ప్రజాశక్తి

Vol. 2, no. 108

(Apr. 23, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 108

(Apr. 23, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486 — 4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 23—4—47 బుధవారం [సంచిక 108

‘భాషాప్రయుక్త’ రాష్ట్ర తీర్మానం ఆమోదించబడింది

అసమ్మతి సూచనగా లీగుసభ్యులు బయటకు వచ్చారు

మద్రాను, ఏప్రిల్ 22

ఇవ్వాళ మద్రాను అసెంబ్లీలో ప్రభుత్వ పక్షంగా ప్రతిపాదించబడిన భాషాప్రయుక్త రాష్ట్రాలుగా విభజించాలన్న తీర్మానం అత్యధిక ఓట్లతో నెగ్గింది.

కమ్యూనిస్టు సభ్యులు కామ్రేడ్ వెంకటేశ్వర్లు తాను ప్రతిపాదించిన సవరణను ఉపసంహరించుకొని ప్రభుత్వ తీర్మానానికి అనుకూలంగా ఓటుచేశారు.

లీగు సభ్యులు పై తీర్మానానికి తమ అసమ్మతి తెలియ చేస్తూ అసెంబ్లీనుండి బయటకు వెళ్లిపోయారు.

బర్మా రాజ్యాంగసభ ఎన్నిక ముగ్గురు కమ్యూనిస్టుల విజయం

రంగూన్, ఏప్రిల్ 20

బర్మా రాజ్యాంగసభ ఎన్నికల్లో వోట్ల లెక్కింపు ఆరంభమయింది పైన్మానా ప్రాంతంలో ఇంతవరకు లెక్కించబట్టి ఇద్దరు కమ్యూనిస్టులు గెలిచారు.

(1) థాకిన్ థీన్‌థూన్ (కమ్యూనిస్టు) 17613 (విజయం)
(2) థాకిన్ (ఆంటిఫాసిస్టు లీగు) 5,284
(1) యే మాంగ్ మాంగ్ (కమ్యూనిస్టు) 17450 (విజయం)
(2) యు వోన్ (ఆంటీ ఫాసిస్టు లీగు) 4496

అక్యాబ్‌లో మరొక కమ్యూనిస్టు అభ్యర్థి గెలిచాడు.

భూమిపై రైతుల హక్కును గుర్తించాలి

కాల్పులకు బాధ్యులను శిక్షించాలి

గాజుల్లంకకాల్పులపై ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సహాయ కార్యదర్శి దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారి ప్రకటన

బెజవాడ, ఏప్రిల్ 19

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ సహాయ కార్యదర్శి శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్య గారు గాజుల్లంక కాల్పులపై యీ దిగువ ప్రకటన చేస్తున్నారు:

"ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం తరపున నేను, కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు మాగంటి అంకినీడుగారితో కలిసి 17 వ తేదీన గాజుల్లంక గ్రామం వెళ్ళాను. కాల్పులు జరిగిన ప్రదేశాన్ని స్వయంగా పరిశీలించాం. కాల్పులకు గురైనవారి కుటుంబాలను, యితర గ్రామస్థులను స్వయంగా విచారించి పరిస్థితులను తెలుసుకున్నాం. తగాదా కారణాలను గురించి విచారణ సలిపాం.

"గ్రామమంతా నిర్మానుష్యంగా భీతిగొలుపుతూ వుంది. ఏ ఒకరిద్దరో బీదవాళ్లు, జమీందారు తమకూలురైనవారు తప్ప గ్రామంలోని ముఖ్యులంతా పారిపోయారు. చని పోయినవారు చనిపోయారు. అరెస్టయినవారు అరెస్టు అయ్యారు. మిగిలినవారు అరెస్టుల భీతిచే పారిపోయి చెట్లుగుట్టలుపట్టి తిరుగుతున్నారు. ఇక యిండ్లవద్దవున్న పసిపాపలు, నడువలేని ముసలివాళ్లు తిండితిప్పలు లేక అల్లాడిపోతున్నారు. మాటలురాని ఆ పసి పాపలగోడు, కాల్పులకు గురైనవారి కుటుంబీకుల హృదయవిదారకమైన ఏడ్పులు విన్నప్పుడు మా హృదయాలు చీలిపోయాయి. యీ గ్రామ రైతులంతా కడుబీదలు. సెంటు భూమిలేనివారు. ఏదో కాయగష్టం చేసి అమ్ముకు జీవించేవారు. ఇక యీ పరిస్థితి వర్ణింపతరమా!

"పోలీసు ఉద్యోగులు ఏమాత్రం సహనం ఉపయోగిస్తే ప్రదర్శించివుంటే అసలు కాల్పులే జరిగేవికావు. అవసరం అంతకంటె లేదు. రైతులను ఏదో విధంగా భీతావహులచేసి బెదరించే వుద్దేశంతో జమీందారీ సిబ్బంది, వారి అనుయాయుల ప్రోద్బలంపై యీ కాల్పులు జరిగాయని మాకు పలువురు తెలియజేసిన మాటలందు సత్యం లేకపోలేదని పిస్తూవుంది. జమీందారీ స్వంత భూములలోని చెల్లును రైతులు కోశారని, దౌర్జన్యంగా ఎత్తుకు పోవాలని ప్రయత్నించితే కాల్పులు చేయవలసి వచ్చిందనే వాదం యదార్థమని నమ్మ వీలు లేదు. ఏమంటే, ఆదివరకే చెల్లుకోసి కట్టలు కట్టి ఎండవేసి యున్నట్లున్నూ, కొంత చెల్లు కూడా అంతకుముందే [illegible] ఉన్నట్లున్నూ, మిగతా చెల్లుకూడ అమ్ముకొని [illegible] వెళ్ళిపోతున్నప్పుడు ఈ కాల్పులు జరిగినట్లున్నూ మా విచారణ సందర్భంలో కొంతమంది చెప్పారు. అదటుంచి, చెల్లు కోసిన తరువాత ఎండడానికి కనీసం నాల్గయిదు రోజులయినా పడుతుంది. అలాంటప్పుడు జమీందారీ మనుష్యులు, పోలీసులు కండ్లపడకుండా చెల్లు కోయడం సాధ్యమా? దీన్నిబట్టి రైతులు తమ స్వంత లంకలలోని చెల్లు కోసి ఇండ్ల కొట్టుకొట్లు చేయటం ... వుంది.

"ప్రభుత్వం వెంటనే రైతులను తమ స్వాధీనములోవున్న భూములనుండి వెళ్ళగొట్టడానికి జమీందారు చేస్తున్న యత్నాలను అరికట్టి రైతుల రక్షణకు రాకపోతే, ఇలాంటి విషాదసంఘటనలు జరుగుతాయని ఎన్నో సందర్భాలలో నావంటి కాంగ్రెసువాదులు కిసాన్ కాంగ్రెసు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా, 1948 రైతురక్షణ చట్టం వచ్చిన దగ్గరనుంచి, జమీందారు, రైతులమధ్య పోరాటం తీవ్రరూపం దాల్చింది. ప్రభుత్వం సకాలంలో తగినచర్య తీసుకోలేదని చెప్పవలసివుంది. ఆ పోరాటం ఈనాడు యీవిషాదసంఘటనకు దారితీసింది.

"ప్రభుత్వం యిప్పుడైనా కన్ను తెరచి రాష్ట్రం మొత్తంమీద జమీందార్లకు రైతులకు మధ్యగల భూసంబంధమైన తగాదాలను పరిష్కరించకపోతే; యీ గాజుల్లంక చరిత్ర అనేక చోట్ల పునరావృత్తం గాగల సూచనలు కనబడుతున్నాయి. కనుక ప్రభుత్వం వెంటనే యీ గాజుల్లంక కాల్పుల సందర్భంలో జరిగిన అత్యాచారాలకు బాధ్యులైన నేరస్థులను శిక్షించాలి. అరెస్టుచేసినవారందరిని విడుదల చేయాలి. రైతులపైగల కేసులన్నీ ఎత్తివేయాలి. వీటన్నిటికీ మించి—రైతులకు భూమిపై గల హక్కులను గుర్తించాలి. అప్పుడుగాని రైతులలో చెలరేగిన యీ అసంతృప్తి చల్లారదు. యీ అల్లరులు, అరాచకం సమసిపోవు. భూమిహక్కు రైతుదేనని చెప్పుతూ, మరోప్రక్క జమీందారు దానిని ఆక్రమించుకొనజూస్తువుంటే రైతుల రక్షణకు రాకపోగా, స్థానికాధికారులు జమీందార్లకే మద్దతు ఇస్తూవుండడం జరుగుతూవుంది. కాంగ్రెసు ప్రభుత్వ హయాంలో ఎంతమేలు, ఎన్నో సౌకర్యాలు తమకు కల్గుతవని, జమీందారీ రద్దయి తమహక్కులు రక్షించబడతవని ఆశించిన రైతాంగానికి యిది గొడ్డలిపెట్టు అయింది. ప్రభుత్వం ఇప్పుడయినా కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక దృష్టిలో పెట్టకొని, దూరదృష్టితో యీ సమస్యను పరిష్కరించ పూనుకోవాలి. ఇకముందు ఇటువంటి అత్యాచారాలు రైతులపై జరుగకుండా చూడడం కాంగ్రెసు ప్రభుత్వ ధర్మం."

గాజుల్లంక రైతులపై కేసులకు సన్నాహాలు

బందరు, ఏప్రిల్ 21

19 వ తేదీన కృష్ణాజిల్లా కలెక్టర్, సూపరింటెండెంట్ అవనిగడ్డ వచ్చారు. రైతులపై కాల్పులు గాల్చినది గాక పోలీసులు కేసులు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. సబ్‌జైలులో వున్న రైతులతో పై అధికారులు మాట్లాడి వెళ్ళారు.

16 వ తేదీన స్త్రీపురుషులపై బడి అరెస్టు చేసిన 90 మందిలో 35 మందిని మాత్రం ఉంచి తక్కినవారిని విడుదల చేశారు.

రైతులకు వ్యతిరేకంగా దొంగసాక్ష్యాలు చేరించడానికి జమీందారీతొత్తు చంద్రమౌళి (కొల్లూరు) తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. ఈయనగారి జమీందారీ సేవకుగాను చల్లపల్లి రాజా ఒక జీప్‌కారు బహూకరించాడట. దానిపై ఊరేగుతున్నాడు మహానుభావుడు.

"20 వేల రూపాయలు తగులవేశాం—కాని వల్లూరిని చంపారు పెదవాళ్ళు" అని పోలీసులను జమీందారీ వర్గాలవారు దూషించుతున్నట్లు తెలిసింది.

కాశ్మీర్ నైజాం దురంతాల ఖండన

గ్వాలియర్, ఏప్రిల్ 20

ఈరోజురాత్రి అఖిలభారత సంస్థాన మహాసభలో ఈ క్రింది తీర్మానాలు ఆమోదింపబడినవి. కాశ్మీర్ హైద్రాబాదులలో ప్రభుత్వ దౌర్జన్యంగూర్చి ఇలా తీర్మానించారు:

"కాశ్మీర్ హైద్రాబాదు సంస్థానాలలోని పరిస్థితి రానురాను చాల అధ్వాన్నమై పోతున్నందుకు ఆందోళన చెందుతున్నాము. అంతరంగిక సామరస్యం అభివృద్ధి పూర్తిగా చెడిపోయినవి.

"కాశ్మీరులో ప్రజల హక్కులపై దారుణమైన నిర్బంధవిధానం ఒక సంవత్సరంగా కొనసాగుతుతున్నది. వేలమందిని అరెస్టు చేస్తున్నారు. కాల్పులు, దాడులు వీనితో ప్రజల జీవితమంతా అల్లకల్లోలమైంది. జీవితావసర వస్తువులకు కరువేర్పడినది.

"అఖిలభారత సంస్థాన మహాసభ అధ్యక్షుడైన షేక్ అబ్దుల్లాను, ఆయన సహచరులను జైల్లో నిర్బంధించడం భారత సంస్థాన ప్రజలకు అవమానకరంగా ఉన్నది వీరిఅరెస్టువల్లపరిస్థితి మరింత విషమించింది.

హైద్రాబాదులో రైతు దుస్థితి

"ఇక హైద్రాబాదులో కూడ పౌర హక్కులు పాతకాలంలోలాగే నిర్బంధాలకు గురవుతున్నవి. జిల్లాలలో స్టేట్ కాంగ్రెస్ పనిచేయటమే అసాధ్యమవుతున్నది బుద్ధిపూర్వకంగా అభివృద్ధినిరోధక వర్గాలకు ప్రోత్సాహమిచ్చి ప్రభుత్వం మతకలహాలను రెచ్చగొడుతున్నది. ఇంతవరకు వీనిని అరికట్టలేదు

"ఇక రైతు ప్రాంతాలలో ప్రజల పీడన, రైతుల కౌలుదార్ల అరెస్టులు మితిమీరి పోతున్నవి. నల్లగొండ జిల్లాలో ఇటీవల చెలరేగిన సంక్షోభం ఏమాత్రం పరిష్కారం కాలేదు. కాని, పేద రైతులను విపరీత బాధలకు లోనుచేస్తున్నారు. వారి కష్టాలను తెలుసుకునేందుకు, తగ్గించేందుకు ఏమాత్రం ప్రయత్నించడంలేదు.

అక్కడి శాసనసభలకు ప్రజాప్రతినిధ్యం లేదు

"కాశ్మీర్, హైద్రాబాదు ప్రభుత్వాలు రాజ్యాంగనిర్మాణసభగూర్చి అస్పష్టదృక్పథం అవలంబిస్తున్నందుకు అసమ్మతి తెలుపుతున్నారు. ఈ రెండు సంస్థానాలలోను శాసనసభలను ప్రజాసంస్థలన్నీ బహిష్కరించినవి. ఈ శాసనసభలు ప్రజాభిప్రాయానికి ప్రతినిధిసంస్థలు కావు. కాబట్టి రాజ్యాంగ సభకు ఈ సంస్థలనుండి ప్రతినిధులను పంపడం సరికాదన్నది స్పష్టంగా కనబడుతున్నది. కాబట్టి ఈ సంస్థానాలనుండి ప్రతినిధులను ఎన్నుకునేవిషయం ఇంకా తేలలేదు.

స్వతంత్ర భారతంనుండి ఈ సంస్థానాలు విడిపోకూడదు

"బ్రిటిషు ప్రభుత్వం పోతూనే ఈ రెండు సంస్థానాలు స్వతంత్రంగా ఉండిపోవచ్చునని ప్రజలలో ఒక అభిప్రాయం కల్గించాలని చూస్తున్నారు, ఇతర సంస్థానాలలాగే ఈ కాశ్మీర్, హైద్రాబాదులు రెండూ స్వతంత్ర భారతదేశ రాజ్యాంగలో కాక వేరుగా ఉండనీమని స్పష్టపరుస్తున్నాము. అంతేకాక అక్కడి ప్రజల ఆమోదం లేకుండా తమ అంతరంగిక రాజ్యాంగనిర్మాణాన్ని నిర్ణయించడం కూడ అసలే జరగనివ్వమని స్పష్టం చేస్తున్నాము. అలాంటి ప్రయత్నాన్ని ప్రజలు వ్యతిరేకిస్తారు. అవసరమైతే ప్రతిఘటిస్తారు కూడ.

"ఆ రెండు సంస్థానాలలోని ప్రజలకు మా అభినందనలను సమర్పిస్తున్నాము. వారికి సంస్థాన ప్రజలందరి సహకారం, బలం ఉంటుందని వాగ్దానం చేస్తున్నాము."

తిరువాంకూరులో కార్మికులపై నిర్బంధం

2. "తిరువాంకూరు సంస్థానంలో పౌర హక్కులపై తీవ్ర నిర్బంధ విధానం కొనసాగుతున్నది. కార్మిక సంఘాలను అణచివేశారు. కార్మిక సంఘాల సామాన్య కార్యక్రమాన్ని కూడ జరగనీకుండా చేశారు. ఎన్నో కార్మిక సంఘాలను నిషేధించారు.


"కమ్యూనిస్టు నాయకత్వం క్రింద వచ్చిన కార్మిక సమ్మెలో కొన్నిచోట్ల వచ్చిన హింసను అవకాశంగా తీసుకొని మార్షల్‌లా ప్రకటించి, ఎందరో కార్మికులను కాల్చి చంపారు.

"తిరువాంకూరు ప్రభుత్వం ప్రజాతంత్ర ప్రభుత్వాన్ని ఏర్పరచలేదని వారి రాజ్యాంగ

పౌరహక్కులు నిర్మూలమైనవి

తిరువాంకూర్‌లో కార్మికులపై హింసాకాండ

సంస్థాన మహాసభ తీవ్ర నిరసన



షేక్ అబ్దుల్లా

చట్టాన్నిబట్టి తెలుస్తున్నది. అందులో అధికారం ప్రజలకివ్వబడలేదు. ఈ సంస్కరణలను అంగీకరించకూడదని స్టేట్ కాంగ్రెసు తీసుకున్న నిర్ణయాన్ని ఆమోదిస్తున్నాము. అక్కడ రాజ్యాంగచట్ట నిర్మాణానికి ప్రజా పరిషత్తు ఏర్పాటు చేయాలి. వెంటనే బాధ్యతాయుత ప్రజాప్రభుత్వం ఏర్పరచాలి."

ఫరీదుకోటరాజు ద్రోహం

(3) "ఫరీదుకోట సత్యాగ్రహపరులపై సంస్థానాధికారులు విపరీత దౌర్జన్యాలు చేశారు. వీనిపై విచారణ జరుపుతామని పండిత నెహ్రూతో రాజా ఒక సమాధానం చేసుకొని కూడ దానిని భగ్నంచేశారు. ఇలా రాజీని భగ్నంచేయడాన్ని ఖండిస్తూ వెంటనే ఆరాజీ షరతులు అమలు జరపాలని కోరుతున్నాను."

బూటకపు సంస్కరణలు

(4) "ఏ కొందరోతప్ప సంస్థానాధిపతులు దేశంలోని పరిస్థితి మార్పును సరిగాగమనించలేదు. తమ సంస్థానాలలో ప్రజాతంత్ర ప్రభుత్వాలు నెలకొల్పేందుకు ఏమీచేయలేదు.

"ఇటీవల చాల సంస్థానాలలో కొన్ని సంస్కరణలను ప్రకటించారు. వీనిలో ప్రజాతంత్ర, స్వతంత్ర సూత్రాలన్నిటికి వ్య[illegible] చెప్పారు. వీనిలో బాధ్యతాయుత ప్రభుత్వం తమ ఆశయంగా ప్రకటించలేదు ప్రకటించినచోటకూడ, దానిని అమలు జరిపే ఉద్దేశం గాని, అందుకు తగినచర్యలు తీసుకోవడం గాని కనిపించదు. ఈ సంస్కరణలు ప్రజా వాంఛలను ఏమాత్రం సంతృప్తి పరచడం లేదు.

"ఈ సంస్థానాలలో ఏర్పరచిన శాసనసభలకున్న అధికారాలు చాల తోవపుచ్చుకొన్నవిగాను, [illegible] ... ఇప్పటికి ... పూర్తిగా బాధ్యతలేని ... పగా ... అసలే ఏమీచేయని సంస్థానాలు కొన్ని ఉన్నవి.

(మిగతా 4 వ పేజీలో)

ప్రజాశక్తి
1947 ఏప్రియల్ 23 : బుధవారం

సి. టి. ఆక్టు రద్దు

ఒక జాతిలో, ఒక కులంలో పుట్టుకే నేరంగా పరిగణించడం మహాపరాధం. నాగరిక ప్రజలు అలాంటి శాసనాన్ని సహించరు. కాని బ్రిటీషు సామ్రాజ్యవాదుల పెత్తనంక్రింద ఇండియాప్రభుత్వం 1924లో చేసిన క్రిమినల్ ట్రైబ్స్ ఆక్టు (దొంగజాతుల చట్టం) అలాంటి ఘోరమైన శాసనమే.

ఎరుకల, ఏనాదుల వగైరా కొన్నిజాతుల వారిని మద్రాసు ప్రభుత్వం యీశాసనం క్రింద దొంగతనమే వృత్తిగా కలవారని పరిగణించుతూ వచ్చింది. యీ దారుణ శాసనానికి గురియైన ప్రజలనిక్కట్లు చెప్పనలవి కానివి. ప్వేచ్ఛగా ఒక గ్రామమున్నుంచి మరో గ్రామానికి పోవడానికి వీలులేదు. మునసబు లేక పోలీసువారి అనుమతి వుండాలి.

బేరంతో స్వాతంత్ర్యంరాదు
ఐక్య పోరాటమే స్వాతంత్ర్య మార్గం

ఇండోనీషియా ప్రతినిధుల సందేశం

గుంటూరు, ఏప్రిల్ 20

గుంటూరులో పిన్న కాంగ్రెసు, లీగు, కమ్యూనిస్టుపార్టీ, కార్మిక, విద్యార్థిసంఘాల సంయుక్తంగా ఇండొనీషియా ప్రతినిధులకు సన్మానం యిచ్చాయి. గత సంవత్సరం జాదీహింద్ ఫౌజు దినంనాడు కలకత్తాలో జరిగిన కాల్పులను నిరసించుతూ గుంటూరులో వివిధరాజకీయపార్టీలకలిసి సామ్రాజ్యవాదసేధాన్ని ఖండించడానికి బహిరంగసభ జరిపారు. మరల యీనాడు, ఆసియా మహాసభకు ప్రతినిధులుగావచ్చి దేశంలో సంచారంచేస్తున్న ఇండొనీషియా ప్రతినిధుల సన్మానించుటలో మూడుపార్టీలూ కలసి ప్రపంచ సామ్రాజ్యవాదాన్ని నిరసిస్తూ...

సంప్రదింపులవల్లన, రాజీవల్లన స్వాతంత్ర్యమురాదని, ఐక్యస్వాతంత్ర్య పోరాట మొక్కటే మార్గమని, అందువలననే అంత వీరోచితంగా పోరాడినాం. మొదట జపానువాళ్ళుదాడి, తరువాత డచ్చి, బ్రిటిష్ సామ్రాజ్యవాదులదాడి. అన్నిటినీ ఎదుర్కొని పలచాం. మాకున్న ఆయుధాలు చాలా స్వల్పం పూర్వకాలంనాటివి. మా శత్రువులకు ఆధునిక మారణయంత్రాలున్నాయి. కాని మా ఐక్యపోరాటం జయించింది. ఈ పవిత్రపోరాటంలో మా దేశపు యువతీ, యువకులెందరో "స్వాతంత్ర్యం" "స్వాతంత్ర్యం" అంటూ బలియైపోయారు. వారి త్యాగఫలితమే, వారి బలిదానపు ప్రతి...

మీపోరాటమే, మా పోరాటం

మా తాత ముత్తాతలు ఆంధ్రులే!

అందరంకలసి పోరాడుతున్నాం

ప.గో. జిల్లా ప్రాథమిక ఉపాధ్యాయ మహాసభ

తాడేపల్లిగూడెం, ఏప్రియల్ 18

పశ్చిమ గోదావరిజిల్లా ప్రాథమికోపాధ్యాయమహాసభ ఏప్రియల్ 13 వ తేదీన తాడేపల్లిగూడెంలో జరిగింది.

శ్రీ సోమంచి లింగయ్యగారు అధ్యక్షత వహించారు.

శ్రీ బి. శేషాచార్యులుగారు సభను ప్రారంభిస్తూ యీ కరువుకాలంలో ఉపాధ్యాయులు స్వల్పవేతనాలతో కుటుంబపోషణ గడవక ఎదుర్కొన్న బాధలను, అధికవేతనాలకొరకు వారు జరిపిస్తున్న ఆందోళనను వివరించేరు.

ఉపాధ్యాయుల కష్టాలనుగుర్తించి ప్రభుత్వము వెంటనే వారికోర్కెలను తీర్చవలసి వుంటుకోవలెననీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయుల కనీస కోర్కెలను నిరాదరణతో చూడడం శోచనీయమనీ, తమ కోర్కెలను నెరవేర్చుకునేందుకు ఉపాధ్యాయులందరూ ఐక్యతతో మెలగాలని హెచ్చరించారు.

మహాసభకు జిల్లా అన్ని ప్రాంతాలనుండి 300 మందికి పైగా ప్రతినిధులు వచ్చారు.

(5) 27—4—47 వ తేదీన మద్రాసు ప్రావిన్షియల్ ఎలిమెంటరీ టీచర్సు రోజు పాటకాలంవీన్ని జరపాలి.

(6) ఉపాధ్యాయులు తమ కోర్కెలను నెరవేర్చుకొనుటకు సమ్మెకుసిద్ధంగా ఉండాలి.

కర్నూలు తాలూకా టీచర్ల మహాసభ

కర్నూలు, ఏప్రిల్ 20

కర్నూలుతాలూకా ఉపాధ్యాయమహాసభ 12.4.47 న కర్నూలులో జరిగింది. కర్నూలు మునిసిపల్ హైస్కూలు హెడ్ మాస్టరు శ్రీ జి. శివరావుగారు అధ్యక్షత వహించారు.

అధ్యక్షులు మాట్లాడుతూ, ఈ దినాలలో జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయనీ, సామాన్యకూలీయే రోజుకు రూపాయి సంపాదిస్తున్నాడనీ, కాని ప్రాథమికోపాధ్యాయుని జీతంమాత్రం రోజుకు 0-8-0 అణాలు మాత్రమే వుండడం శోచనీయమనీ అన్నారు.

ఉపాధ్యాయులు తమ కోర్కెలను నెరవేర్చుకొనేందుకు తమ సంఘశక్తిని వృద్ధి చేసుకోవాలని హెచ్చరించారు

తరువాత ఈ దిగువ తీర్మానాలు ఏకగ్రీవముగా అంగీకరించబడ్డాయి:

ఉపాధ్యాయులకు కనీస వేతనం రు 50 లకు పెంచాలి.

17 మంది సభ్యులుగల తాలూకా కార్యవర్గాన్ని యెన్నుకోవడం జరిగింది. శ్రీ కె. వి. రామశాస్త్రిగారు అధ్యక్షులుగను, శ్రీ టి. సుబ్బారావుగారు కార్యదర్శిగను యెన్నుకోబడ్డారు.

ప్రస్తుత కిసాన్ కాంగ్రెసులే కాంగ్రెసు సంఘాలుగా మారాలి

రానున్న ఎన్నికలకు రంగాగారి ప్రచారం

కోవూరు, ఏప్రిల్ 18

నెల్లూరుజిల్లా కోవూరులో 17-4-47 న రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుల రంగాగారి రాక సందర్భంలో బహిరంగసభ యేర్పాటుచేయబడింది. ... కాంగ్రెసులే కాంగ్రెసు సంఘాలుగా మారాలంటూ సభను ముగించారు.

అతివాదులపై విసుర్లు

గజుల్లంక రైతులకు డిప్యూటీ కలెక్టరు చేసిన మోసం

పోలీసు కాల్పులను నిరసిస్తూ మంత్రులకు సీతామహాలక్ష్మమ్మగారిచ్చిన మెమొరాండం

మద్రాసు, ఏప్రిల్ 17

గాజుల్లంక కాల్పుల విషయమై పల్లెరనేని సీతామహాలక్ష్మమ్మ యం. యల్. ఏ. గారు పోలీసుశాఖామంత్రికి, రివెన్యూ మంత్రికి ఒక మెమొరాండం సమర్పించింది. ఆ మెమొరాండంలో జమీందారుకు అనుకూలంగా అధికారులు, పోలీసులు చేసిన దుష్కృత్యాలు క్రింది విధంగా వివరింపబడినాయి:

రైతు రక్షణబిల్లు రాబోతోందనే కారణంతో వంపత్సరాల తరబడి వ్యవసాయం చేసుకుంటున్న లంకల రైతులను భూముల నుండి వెళ్ళగొట్టడానికి జమీందారు ...

...లంతో బయటకు వచ్చి జరిగిన సంగతులు చెప్పారు.

10 వ తేదీ రాత్రి రైతుల రెల్లు నరకుతు పోలీసులు అటకాయించి కాల్పులు జరిపారు. మోతవిని గ్రామస్తులు నదివైపు పరుగెత్తారు. వారందరిమీద పోలీసులు విచక్షణలేకుండా కాల్పులు జరిపారు. చచ్చిపోయిన వారినీ, గాయపడ్డవారినీ అక్కడే వదలివేసి పోలీసులు శ్రీకాకుళం వెళ్ళారు. 14 వ తేదీ మధ్యాహ్నం వరకూ కూడ ఎక్కడ యిద్దరు మరణించారో, ఎవరికి ...

పారిశ్రామికులకు ప్రాతినిధ్యంలేదు

మజూరీల బోర్డుపై ఖండన

రాయదుర్గం, ఏప్రిల్ 14

బళ్లారిజిల్లా చేనేత పారిశ్రామిక సంఘాధ్యక్షుడు, ఆంధ్రరాష్ట్ర చేనేతసంఘ కార్యవర్గసభ్యుడు, ఆర్. ఆర్. నిప్పాణిగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"ఈమధ్య మద్రాస్ ప్రభుత్వం నియమించిన చేనేత మజూరీల బోర్డులో, రెండు లక్షలమంది చేనేత పారిశ్రామికులకు నాయకత్వం వహిస్తున్న ఆంధ్రరాష్ట్ర, తమిళనాడు చేనేత పారిశ్రామిక సంఘాలకు ప్రాతినిధ్యం యివ్వకపోవడం గర్హనీయం. మాదని సోమప్ప, రమాకాంతరావుగార్ల కంటె మాస్టరుపీవర్లను, పారిశ్రామికుల ప్రతినిధులుగా నియమించడం, ప్రభుత్వ బాధ్యతారాహిత్యాన్ని తెలియజేస్తుంది.

...నిరాకరించి, మాస్టరు వీవర్లతోకూడిన ఈ బోర్డువల్ల చేనేత పారిశ్రామికులు అసంతృప్తి చెందివున్నారని, ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను

బెజవాడ మున్సిపల్ కార్మికుల విజయం

బెజవాడ, ఏప్రిల్ 18

మునిసిపల్ అధికారుల నిరంకుశత్వంవల్ల గత సంవత్సరం మూడునెలల క్రితం తీసివేయబడిన 27 మంది పనివారంలో ముగ్గురుమినహా, 17-4-47 వ తారీకువరకు ఎవరినీ వెయ్యనేలేదు. హెల్తుఆఫీసరుగారు 18-4-47 న, శానిటరీ యిన్ స్పెక్టర్లందరినీ పిలిపించి, సంఘ ప్రతినిధుల యెదుట వారిచ్చిన సీనియారిటీలిస్టు ప్రకారం 24 మందిని 21-4-47 వ తారీకునుండి పనులలోనికి తీసుకొంటామని వాగ్దానం చేశారు.

కాళీపట్నం తగాదా

విచారణకమిటీ నియామకం

మద్రాసు, ఏప్రిల్ 18

పల్లెకోన హరిజనులకు మంచినీరు

...మంచినీటిబావులను హరిజనులకు తెరిచారు.

ప్రజాశక్తి చందా

సంవత్సరం చందా	రు.	24—0—0
విడిప్రతిక		0—1—0
వారపత్రిక సం॥ చందా		8—0—0
వారపత్రిక		0—3—0

ధాన్య సేకరణలో చిన్న రైతులపై నిర్బంధం

పెనుగొండ తాసీల్దారు అక్రమ చర్యలు

...పట్నం, ఏప్రియల్ 17

అనంతపురంజిల్లా పెనుగొండ తాలూకాలో ఆహార పరిస్థితి అధ్వాన్నంగా వుంది. మాకు సేర్ల ధాన్యం దొంగ మార్కెటులో రు 30 లకు పైగా అమ్ముతున్నారు. కదిరి తాలూకా ముదిగుబ్బప్రాంతాల్లో బస్సులద్వారా బండ్లద్వారా దొంగబియ్యం విశ్యం తరవేయబడుతున్నాయి. పోలీసు అధికారులుగాని, రివెన్యూ అధికారులుగాని ఎవరైనా రిపోర్టు చేసినా చర్య తీసుకోవడంలేదు.

దొంగమార్కెటును అరికట్టకపోవడమే కాకుండా మధ్యతరగతి, పేదరైతులనుండి నిర్బంధంగా ధాన్యం సేకరిస్తున్నారు. ...

...సేకరణలోచేస్తున్న అవకతవకలు కలెక్టరుకు వివరించి చెప్పారు. తాసీల్దారు ధనికరైతుల నుండి పూర్తిధాన్యం సేకరించకుండా, పేదలకు తిండికికూడ గింజలు వుంచకుండా ధాన్యం ప్రొక్యూరుచేస్తున్నారు. కాంగ్రెసు ప్రభుత్వం ఈ అక్రమాలు నరికట్టి పేదరైతులకు రక్షణయివ్వాలనీ, దొంగమార్కెటు నరికట్టలేని లంచగొండులను కఠినంగా శిక్షించాలనీ టి. యిమాంసాహెబుగారు వ్రాస్తున్నారు.

లింగసముద్రంలో ధాన్యంకొరత

లింగసముద్రం, ఏప్రిల్ 15

ఈగ్రామ రేషనుడిపోలో దాదాపు మూడు మాసముల నుంచి ఆహారధాన్యములు లేవు. సప్లయికాబడిన రాగులు పలుకుబడివారుల యిండ్లలో చేరినవి. సామాన్య ప్రజలు, కూలీలు కూటిగింజలులేక మలమలమాడి పోతున్నారు.

...ఈ గ్రామంలోనే కాదు వీరవరం గ్రామంలోకూడా 15 రోజులనుండీ బియ్యం దొరకక తీవ్రప్రజాసామాన్యం అనేక కష్టాలకు లోనగుచున్నారు.

కాబట్టి ప్రభుత్వం వెంటనే పైగ్రామం దృష్టిని గమనించి తీవ్రప్రజల కణువవాతపడకుండా ఆహారధాన్యాలు సప్లయిచేయుండాలని మాల నాగలింగంగారు వ్రాస్తున్నారు.

దుగ్గులో బియ్యంకొరత

వెంకటగిరిలో బియ్యం కొరత

ప్రజల ఆందోళన

వెంకటగిరి, ఏప్రిల్ 18

వెంకటగిరి టౌన్‌లో 8—4—47 నుండి ఆహార పరిస్థితి తీవ్రరూపం దాల్చింది. అది కార్డులవారిగా ధాన్యం సప్లయి చేయుటలేదు దొంగవ్యాపారస్తులు తీవలరక్తం పీల్చివేస్తూ విపరీతంగా లాభాలు గుంజుతున్నారు.

రివెన్యూ ఇన్స్పెక్టరు దౌర్జన్యం

రేషన్‌కార్డు అడిగినందుకు

మదనపల్లి, ఏప్రియల్ 15

...పించుకోకుండానే "నీవు ఎవరివి అడిగి వచ్చావు? నీపై క్రిమినల్‌కేసు పెడతాము, నాతో మాట్లాడటానికి నీకు హక్కులేదు. నీకు కార్డు ఇవ్వను పొమ్మం"టూ దౌర్జన్యంగా ప్రవర్తించారు. ఇతని దుష్ప్రవర్తనను గూర్చి చర్యతీసుకోవలసినదిగా సబ్‌కలెక్టరుకు తెలియచేయబడింది.

పశ్చిమ గోదావరిజిల్లా మహిళా మహాసభ

ఏప్రిల్ 25 న తణుకులో

అధ్యక్షులు:
శ్రీమతి గోకరాజు వెంకాయమ్మగారు

ప్రారంభకులు:
డా॥ కె. అచ్చమాంబగారు

తెండాప్రతిష్ఠాపన:
శ్రీమతి మోటూరి ఉదయంగారు

25-4-47 ఉదయం 8 గంటలనుండి ప్రతినిధుల సమావేశం, రాత్రికి బహి...

కమ్యూనిస్టుద్వేషం హిస్టీరియా లాంటిది

నార్వేలో వాలెస్ ప్రసంగం

అస్లో, ఏప్రియల్ 20

స్వీడన్‌లో పంచారం ముగించి, మాజీ అమెరికా ఉపాధ్యక్షుడు హెన్రీవాలెస్ నార్వే రాజధాని అయిన అస్లోనగరానికి విచ్చేశారు. ఒకసభలో మాట్లాడుతూ నార్వే, స్వీడన్ దేశాలు సోవియటుతో స్నేహసంబంధాలను చెడిపోకుండా కాపాడుకోవాలని హితవుచెప్పారు.

"సోవియటులోని సమాజవ్యవస్థా, అమెరికాలోని సమాజవ్యవస్థా, బ్రిటను పోషిస్తున్న సమాజ వ్యవస్థ — మూడూకూడా జయప్రదంకావడం అవసరము"ని అన్నారు.

ఒక దేశంవారు మరొకదేశానికి వెళ్ళటానికి ప్యాస్‌పోర్టులు, ప్రభుత్వ అనుమతులూ ఉండకుండా చేయటానికి బ్రిటిష్ విదేశాంగమంత్రి బెవిన్ ప్రయత్నిస్తున్నాడని చెప్పి, ఆ కృషిని అభినందించారు. "అన్నిదేశాల ప్రజలూ అన్నదమ్ములా వ్యవహరిస్తూ అన్ని దేశాలకూ యథేచ్ఛగా ప్రయాణం చేయగల పరిస్థితులేర్పడేవరకు మనం స్వతంత్రమూ మానవజాతి అని చెప్పుకోతగదు" అన్నారు.

తన పంచారాన్ని విమర్శిస్తున్న అమెరికా శాసనసభ్యులు ప్రజలప్రతినిధులు కారన్నారు.

"నేను అమెరికాకు తిరిగి వెళ్ళి, దేశం అంతటా పంచారంచేసి, నా అభిప్రాయాలను ప్రజల ఎదుట పెడతాను. నా అభిప్రాయాలను కూడా విన్నతరువాత స్వాతంత్ర్య కాముకులయిన అమెరికా ప్రజలు, శాంతికి దోహదంకాగల నిర్ణయానికి వస్తారని నేను నమ్ముతున్నాను. అంతర్జాతీయ సమస్యల విషయంలో ఐక్యరాజ్యసమితినే ఉపయోగించాలిగాని, వ్యక్తిగత దేశాల ఆయుధబలాన్ని ప్రయోగించకూడదనే నిర్ణయానికి వస్తారని విశ్వసిస్తున్నాను. అమెరికాలో ఇప్పుడు కమ్యూనిస్టు ద్వేషమనే హిస్టీరియా జబ్బు రేగుతూంది. చిన్నపిల్లలకు ఆటలమ్మ వచ్చిపోయినట్లే అమెరికాలో ఈ జబ్బు కూడా త్వరలోనే పోతుంది" అని వాలెస్ అన్నారు.

'ప్రజాశక్తులను త్వరగా అణచాలి'

గ్రీకు ప్రభుత్వానికి అమెరికా ఆదేశమని సల్దారిస్ ప్రకటన

ఏథేన్సు, ఏప్రిల్ 20

గ్రీకు విదేశాంగమంత్రి సల్దారిస్ ఒక ప్రకటనచేస్తూ ఇలా అన్నాడు:

"అమెరికా గ్రీసుకిస్తున్న సహాయం గ్రీకు ప్రభుత్వంపై ఒక బాధ్యతను పెడుతూంది. గ్రీకు గెరిల్లాలను సాధ్యమైనంత త్వరలో, పూర్తిగా నిర్మూలించాలన్నదే ఈ బాధ్యత.

"అమెరికా సహాయం ఉందికాబట్టి ఈ బాధ్యతను గ్యారంటీగా నెరవేర్చగలం" అని అన్నాడు. సరిహద్దు వెలుపలనుండి గ్రీసుపై కుట్రలు సాగుతున్నాయని ఆరోపిస్తూ, వాటిని కూడా భగ్నంచేసేస్తామని చిందులు తొక్కాడు. గెరిల్లాలపై తన ప్రభుత్వం ఇప్పుడు సాగిస్తున్నదాడి అసలు మిలిటరీ వ్యూహంలో ప్రారంభదశ మాత్రమేనట.

ట్రీస్టీగవర్నరు సమస్య

సోవియటు సూచనకు బ్రిటన్ అమెరికా ప్రాతికూల్యం

న్యూయార్కు, ఏప్రిల్ 21

ట్రీస్టీప్రాంతాన్ని స్వతంత్రం చేయటానికి శాంతిసమావేశంలో నిర్ణయించారు. దీనికి మిత్రరాజ్యసమితి నియమించవలసిన గవర్నరును గురించి భద్రతాసంఘంలో చర్చ జరుగుతూంది. స్వీడన్ పార్లమెంటు సభ్యులను జార్జి బ్రాన్‌టింగ్‌ను సోవియటు ఈ పదవికి సూచించింది. బ్రిటన్, అమెరికాలు ఈ సూచనను వ్యతిరేకించాయి. కొలంబియా దక్షిణాఫ్రికా రాయబారిగా ఉండిన ఎగిలాండు అనే అతనిని నియమించటానికి బ్రిటన్ ప్రయత్నిస్తూంది.

భద్రతాసంఘంలోని బ్రిటన్, అమెరికా, సోవియట్లు, ఫ్రాన్సు, చైనా ప్రతినిధులు ఈవేళ దీనిపై రహస్యసమావేశం జరిపారు.

భారతదేశంపై సామ్రాజ్యవాద బంధనాలు పడల్లేదు

విదేశీయులే కొట్లాటలు రెచ్చగొడుతున్నారు

'న్యూ టైమ్సు' పత్రిక వ్యాసం

మాస్కో, ఏప్రిల్ 21

"భారతదేశ దాస్యవిమోచనం ఇంకా పరిపూర్ణంకాలేదు. భారతదేశాన్నింకా సామ్రాజ్యవాద బంధనాలు చుట్టుకొనివున్నవి" అని సోవియట్ పత్రిక "న్యూ టైమ్సు" సోవియట్ భారతరాయబారుల ఏర్పాటును గూర్చి వ్రాసింది. ఆ పత్రిక ఇంకా ఇలా వ్రాసింది.

"భారతదేశ ఆర్థిక అభివృద్ధి కృత్రిమమైన ఆటంకాలతో నిరోధింపబడుతున్నది. బుద్ధిపూర్వకంగా వాదోపవాదాలను రెచ్చగొట్టి ఆ దేశ రాజకీయ సాంఘిక జీవితాన్ని సామ్రాజ్యవాదులు విధ్వంసం చేస్తున్నారు.

"శాశ్వతంగా వలసదేశాలపై పెత్తనం సాగించాలని, అక్కడ మధ్యయుగపు నిరంకుశ ప్రభువుల పాలనను చిరస్థాయిగా ఉంచాలని ఉబలాటపడే విదేశరాజ్యాలు భారతదేశంలో శాంతిభద్రతలు ఏర్పడకుండా, స్వతంత్రమైన అంతరంగిక, విదేశాంగ విధానాలను ఏర్పరచనివ్వకుండా భగ్నం చేస్తున్నారు.

సోవియట్ వ్యతిరేకప్రచారం

"అభివృద్ధినికోరకుండైన ఆంగ్లో ఇండియన్ వర్గాలు, సోవియట్ యూనియన్‌పై భారత ప్రజలకున్న సానుభూతి ఆదరాలకు వ్యతిరేకంగా, సోవియట్‌వ్యతిరేక ఉద్యమాన్ని నిర్మించటానికి ఇటీవల ప్రయత్నించేస్తున్నారు. సోవియటు యూనియన్‌పై వచ్చి అపవాదులు వేస్తూ, సోవియట్ విధానంపై తప్పుడు వార్తలను సృష్టించి ప్రచారం చేస్తూ ఈ ప్రయత్నం వీరు కొనసాగిస్తున్నారు. జనాభారీత్యా, వైశాల్యంలోనూ ప్రపంచంలోకల్లా మహత్తరమైన సోవియట్ ఇండియాలమధ్య మైత్రి ఏర్పడకుండా విఘాతాలు కల్పిస్తున్నారు."

కోరికను అంగీకరించటానికి వీల్లేదని బ్రిటిష్ ప్రభుత్వం ఖచ్చితంగా తెలిపింది. కాని, మాస్కో సమావేశంలో ఫ్రెంచి ప్రతినిధి తనవైపు ఎక్కువగా మొగ్గటానికి బొగ్గు సమస్య ఆటంకంగా ఉందని అనుకున్నారు. ఈ ఆటంకాన్ని తొలగించుకోవటానికి ఈ సంప్రదింపులు ప్రారంభించారు.

ఇప్పటికి ఒడంబడిక ఫ్రెంచి అవసరాలను పూర్తిగా తీర్చదు. కాని, ఎగుమతుల విషయంలో తగిన ఏర్పాట్లు చేసుకోవటానికి అవకాశం మాత్రమే కలిగించింది. అయినా బిదాల్ దీనికి అంగీకరించారు.

సోవియటును, కమ్యూనిజాన్ని వ్యతిరేకించేవారందరినీ బలపరుస్తాము అన్న అమెరికా ప్రభుత్వ విధానానికి ఈవిషయంలో ప్రముఖపాత్ర ఉన్నట్లు కనబడుతూంది.

"ఆంగ్లో - అమెరికన్ కూటమిలో ఫ్రాన్సును కూడా చేర్చటానికి కొత్త ప్రయత్నం," అని బ్రిటిష్ కమ్యూనిస్టు పత్రిక 'డైలీ వర్కర్' ఈ సంప్రదింపుల ప్రారంభంలోనే వ్యాఖ్యానించింది.

తమమంత్రాలో ఫ్రాన్సును చేర్చుటకు బ్రిటన్ అమెరికా ఎత్తు

లండన్, ఏప్రియల్ 21

జర్మనీతో శాంతి ఒడంబడిక విషయంలోనూ, ఇతర విషయాల్లోనూ ఫ్రాన్సును కూడా పూర్తిగా తమ కూటమిలో చేర్చుకోటానికి బ్రిటన్, అమెరికా ప్రభుత్వాలు తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నాయి. ఈ దృష్టితోనే జర్మనీ బొగ్గునుగురించి బ్రిటన్ అమెరికా విదేశాంగమంత్రులు ఫ్రెంచి మంత్రితో ప్రత్యేక ఒడంబడికను కుదుర్చుకోటానికి మాస్కోలో సంప్రదింపులు సాగించారు.

1947 జూలై మొదటి తేదీనుండి, అరుమాసాలవరకు జర్మనీలో తమ తమ అధీన మండలాలనుండి బొగ్గు ఎగుమతులను గురించి తమకు ఒడంబడిక కుదిరిందని బ్రిటన్, అమెరికా, ఫ్రెంచి ప్రభుత్వాలు ఈవేళ ప్రకటించాయి.

పశ్చిమ జర్మనీలో బొగ్గు ఉత్పత్తి రోజుకు 2,80,000 టన్నులకు పెరిగిన దగ్గరనుండి నూటికి 21 వంతులు ఫ్రాన్సుకు ఎగుమతులు ఏర్పాటు చేస్తారట. 3,70,000 టన్నులకు పెరిగినప్పుడు, నూటికి 25 వంతులు ఎగుమతి చేస్తారట.

సార్‌రాష్ట్రాన్ని ఫ్రెంచి ఆర్థిక వ్యవస్థలో కలిపివేయాలి అన్న ఫ్రెంచి కోరికనుకూడా బ్రిటన్ అమెరికాలు బలపరచటానికి ఒప్పుకున్నట్లుంది. ఈ విషయమై నిర్ణయం జరిగినతరువాత, బొగ్గువిషయంలో ఫ్రాన్సు, సార్‌రాష్ట్రమూ ఒకే యూనిట్‌గా వ్యవహరించవచ్చునని కూడా ఈవేళ ఒడంబడికలో తెలిపారు.

ఫ్రాన్సుకు రూర్‌బొగ్గు సప్లయి సమస్య మొట్టమొదట తలయెత్తినప్పుడు, ఫ్రాన్సు

సమ్మె విరమించకపోతే తీవ్రచర్య తీసుకుంటాం

బకింగ్‌హాం కార్మికులకు ప్రభుత్వ బెదరింపు

మద్రాసు, ఏప్రిల్ 21

మద్రాసులో బకింగ్‌హామ్ కర్నాటక్ మిల్లులో సమ్మెచేస్తున్న 14000 కార్మికులను వెంటనే పనిలోకివెళ్ళి, వారి కోర్కెల విషయంలో కోర్టుఆఫ్ ఎంక్వయిరీ నిర్ణయానికి బద్ధులయి ఉండవలసి దిగా కోరుతూ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

సమ్మె కొనసాగించడం చట్టవిరుద్ధమని తెలుపుతూ, సమ్మె ఇంకా కొనసాగించే పద్ధతిలో అవసరమని తోచినవిధంగా చర్య తీసుకోంటామని ప్రభుత్వం బెదిరించింది.

అంతోని పిళ్లెను విడుదల చేయరట

బకింగ్‌హాం కర్నాటిక్ మిల్లు కార్మికసంఘ అధ్యక్షుడు అంతోని పిళ్ళె విడుదలనుగురించి ఇవ్వాళ మద్రాసుప్రభుత్వం ప్రకటనచేసింది.

"ఈ సమ్మె పరిష్కారం విషయంలో ప్రభుత్వం జోక్యం కలిగించుకోవటం కాని, కోర్టుఆఫ్ ఎంక్వయిరీ ద్వారా పరిష్కారం అవటం కాని అంతోని పిళ్ళెకు ఎంతమాత్రమూ ఇష్టంలేదు. అందువలన అతనిని ప్రభుత్వ అరెస్టు చేయవలసి వచ్చింది.

"కార్మికులు పనిలోకివెళ్ళి కోర్టు ఆఫ్ ఎంక్వయిరీ నిర్ణయానికి బద్ధులమవుతామని ఒప్పుకొనటం అయ్యేవరకూ, అంతోని పిళ్ళెను విడుదల చేయమని కార్మిక ప్రతినిధులకు ప్రభుత్వం స్పష్టపరచింది.

గాంధీ - జిన్నాల విజ్ఞప్తి అమలుజరపాలి

సర్దార్ పటేల్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

సర్దార్ వల్లభాయిపటేల్ ఇలా ప్రకటించాడు:

"అరాచక చర్యలను ఆపివేయవలసిందని గాంధీజీ జనాబ్ జిన్నాల ప్రకటనను అందరూ హర్షిస్తారు. కాని ఆ విజ్ఞప్తి కేవలం ఆశాప్రకటనం మాత్రమేకాక అమలులోనికి రావాలి.

"పత్రికలు ఈ విషయంలో చాల తోడ్పడవచ్చును. ఆ ప్రకటనను ప్రముఖంగా పదే పదే ప్రకటించాలి. లేదా ఏ విధమైన కలహాలు రేకెత్తే సూచనలున్నా ప్రకటిస్తూ రావాలి. మతవిద్వేష విషయాలను ప్రకటించడంలోను జాగ్రత్త వహించాలి.

"ఈ విజ్ఞప్తిని పాటించవలసిందని పత్రికలన్నిటిని కోరుతున్నాను."

'రంగా ప్రచారంవల్ల రైతులు ధాన్యాన్ని విక్రయించుటలేదు'

గుంటూరుజిల్లా కరువుకు కారణాలు తెలుపుతూ డాక్టర్ రాజన్ ప్రకటన

మద్రాసు, ఏప్రిల్ 21

ఇవ్వాళ లీగు సభ్యుడు యం. ఎ. సలాం "గుంటూరు కరువు పరిస్థితిని గురించి" చర్చించుటకు అర్జన్సుమోషను తీర్మానం ప్రతిపాదించ కోరగా స్పీకరు అనుమతినివ్వ నిరాకరించారు.

ఇంతకు ముందుగా ఆహారమంత్రి డాక్టర్ రాజన్ 'గుంటూరు ఆహార పరిస్థితి'నిగురించి అసెంబ్లీలో ఒక ప్రకటనచేస్తూ ఇట్లు చెప్పారు:

"గుంటూరులో ఇటువంటి ఆహార సంక్షోభం ఏర్పడటానికి ముఖ్య కారణం అక్కడ రేషనింగు పద్ధతి సరిగ్గా అమలు జరగకపోవటమే. ధాన్యసేకరణ విషయంలో కొత్తగా స్థాపించబడిన 'ఉత్పత్తి-కొనుగోలుదారుల సంఘాలు' తమఅసమర్థతను బయటపెట్టాయి. అదికూడా కాక రైతులు ధాన్యం ధర పెంచుతారని, బోనసు ఇస్తారని ఆశతో తమ ధాన్యాన్ని విడుదల చేయలేదు. ధాన్యం ధర పెంచుడంటు యే ప్రభుత్వం ఎన్నిసార్లు ప్రకటించినా, ధాన్యసేకరణ లోటుగానే జరుగుతూ ఉంది. దీనికితోడు ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షులు ఆచార్య రంగా ధాన్యం ధర పెంచితేనేగాని అమ్మవద్దని రైతులకు ప్రబోధిస్తున్నట్లు అవసరమైతే సత్యాగ్రహం చేసియైనా నిరోధించండి కాని ప్రభుత్వం బలవంతంగా ధాన్యం తీసుకొనుట అంగీకరించవద్దని సలహాయిచ్చినట్లు 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రికలో ప్రకటించబడింది. కాబట్టి వెంటనే యీ అసాధారణ పరిస్థితులను తొలగించటానికి ఏప్రిల్‌నుండి ధాన్యసేకరణ రైతుల నుండి ఉత్పత్తిదారుల సంఘాలనుండి తీసివేసి మిల్లు యజమానులకిచ్చాం. క్రమేణా జిల్లాలో పరిస్థితులు చక్కబడుతున్నాయి."

ప్రకాశంగారు మాట్లాడుతూ మంత్రిగారు చెప్పిన విషయాలు తాను చూసిన పరిస్థితులకు తేడా ఉందనియూ అందువలన చర్చకు అవకాశం యివ్వవలసిందిగా కోరారు.

సంస్థాన మహాసభ

(1 వ పేజీ తరువాయి)

"ఈ విషయంలో సంస్థానాధిపతుల అసంతృప్తికర విధానంపై తీవ్రంగా అసమ్మతి తెలియజేస్తున్నాము. వెంటనే బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పాటన్న ప్రజావాంఛకు అనుగుణంగా, వారు తమ విధానం మార్చుకోవాలని కోరుతున్నాము."

చిన్నసంస్థానాలు రాష్ట్రాలలో చేరిపోవాలి

6. "అర్హతగల యూనిట్లలో ఫెడరల్ యూనియన్ అనువైన అభ్యుదయకర పాలనా పద్ధతులను పెట్టగలుగుతుంది. 50 లక్షల జనాభా, 3 కోట్లరూపాయల ఆదాయంకల సంస్థానాలు మాత్రమే ఫెడరల్‌యూనియన్ కోసం గ్రూపులుగా చేరవచ్చును. అందులోను తగినంత కారణముంటే మినహాయింపులు చేయవచ్చును. ఏమైనప్పటికీ అలా యూనియన్లుగా చేరగల సంస్థానాలకు తగినంత ఆదాయం, ఆధునిక అభ్యుదయకర పాలనా స్థాయిని నెలకొల్పగలశక్తి ఉండాలి.

"అలాంటి సమర్థతలేని మిగత సంస్థానాలన్నీ భూగోళ, చారిత్రక, భాషా సంప్రదాయాలనుబట్టి తగిన గ్రూపులుగా చేరవచ్చును. అలాంటి గ్రూపులు సాధ్యమైనంతవరకు 'ప్రత్యేక సంస్థానాలు'గా పరిపాలించుకోవచ్చును. మిగతచిన్నసంస్థానాలన్నీ ప్రక్కనున్న రాష్ట్రాలలోనికి కలిసిపోవాలి. అవి సంస్థానాలుగా ఉండ వీలులేదు."

భోపాలు నవాబు నిరంకుశ పాలన

"భోపాలునవాబు తన ప్రభుత్వాన్ని ఇటీవల పునర్నిర్మించాడు. మంత్రివర్గంలోనికి లీగు, మహాసభలనుండి ఒకొకరిని తీసుకున్నాడు. పనిచేయడుండాఉన్న కాంగ్రెస్ కమిటీ నుండి ఒకరిని తీసుకున్నాడు. ఏకైన రాజకీయ ప్రతినిధి సంస్థ అయిన ప్రజామండలిని వదిలివేశారు. ఇది తాత్కాలిక ప్రభుత్వమట. నవాబుగారికిష్టమున్నన్నాళ్ళు ఇది పనిచేస్తుంది. కాని, ఇది బాధ్యతాయుత ప్రభుత్వంగాని, ప్రజాస్వామికంగాని కాదని ఆయనే స్పష్టపరిచాడు.

ఈ మంత్రులు ప్రజాప్రతినిధులు కారు

"ఈ మంత్రులు ప్రజల విశ్వాసం చూరగొన్నవారని, అన్ని రాజకీయ పార్టీలవారు వీరిలో ఉన్నారని భోపాలునవాబు ప్రకటించాడు. కాని నిజానికి వీరిపై ప్రజలకు విశ్వాసం లేదు. వీరు నవాబుకు విశ్వాసపాత్రులు మాత్రమే. వీరిపై కొన్నాళ్ళనుండి నవాబు అభిమానం చూపుతున్నారు.

"జూన్ (1946) లో అన్ని రాజకీయ పార్టీలతోను సంప్రతిస్తానని భోపాలునవాబు చేసిన ప్రకటనను అమలుజరపలేదు. వయోజన వోటింగు హక్కునిస్తూ శాసనసభలో ఎన్నుకొనబడిన ప్రతినిధులను ఎక్కువ చేయలేదు. ఇప్పుడున్న చట్టాలను ప్రజాతంత్రానికి అనుగుణంగా మార్చలేదు. స్థానిక సంస్థలకు కొత్త ఎన్నికలు పెట్టలేదు. ప్రధాన పౌరహక్కులను ప్రకటించలేదు. ఉద్యోగ నియామకాలకు పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఏర్పరచలేదు.

నిర్బంధవిధానం పెరిగింది

"ఇంతేకాక 144 సెక్షన్, ప్రజారక్షణ ఆర్డినెన్సు, భోపాలు రక్షణ చట్టం సంస్థానమంతటా అమలుజరిపి కొత్త అభివృద్ధి విరోధక మంత్రులు ముగ్గురి పెద్దలతో పౌరహక్కులను నిర్మూలిస్తున్నారు.

"కాబట్టి భోపాలునవాబుచర్యను ఖండిస్తున్నాము. ఆయన భోపాలు అధినేతకాక నరేంద్రమండలి అధ్యక్షుడుగా కూడ ఉన్నాడు.

"ఇలాంటి సంస్థానంలో తమ రాజకీయ ఆశయ సిద్ధికోసం అవసరమైన చర్యలు తీసుకొనవలసిందని, అందుకు ఐక్యం కావలసిందని భోపాలు ప్రజలను కోరుతున్నాము."

గ్వాలియర్ ప్రతినిధులు

గ్వాలియర్, ఏప్రియల్ 20

గ్వాలియర్ దివానును పండితనెహ్రూ ఈ రోజు కలుసుకొని సంప్రదించారు. రాజ్యాంగపరిషత్తులో సంస్థాన ప్రతినిధుల పాల్గొనే విషయమై మాట్లాడారు. గ్వాలియర్ నుండి నలుగురు ప్రతినిధులు రాజ్యాంగ పరిషత్తుకు వెళ్ళాలి. అందులో ముగ్గురిని ఎన్నుకొని పంపుతామని దివాన్ చెప్పారు.

ఇందులో రహస్యమేమంటే శాసనసభలోని అనధికార నామినేటెడ్ సభ్యులందరూ ఆ ముగ్గురు ప్రతినిధుల ఎన్నికలో పాల్గొంటారట. అంటే ఆ నామినేటెడ్ సభ్యులు రాజాగారి మనుషులే అయి ఉంటారు. ఇలాంటివారు ఎన్నుకున్నా, రాజా నామినేట్ చేసినా ఒకటేఅవుతుంది. కాబట్టి ఆ ముగ్గురూ ఇక రాజా నామినేట్‌చేసే ఒకరూ కలిసి నల్గురు ప్రతినిధులూ సంస్థానాధిపతికి అనుకూలురుగానే ఉంటారు.

Edited, Printed & Published by Katragadda Balagopala Rao at the Prajasakti Press, Mangalagiri...

END OF ISSUE